వెలుగు

సోమవారం 12 ఆగస్టు 2024

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు దృష్టి సారించాలి

- అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని యువత ఎదగాలి.
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 11:** అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 286 ఆదివారాలు గా బోడుప్పల్ లో విజయవంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ మన దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న యువత తమ విద్యార్హత కు సరిపడా ఉద్యోగాలు లేక ఇతర ఉద్యోగాలకు సరిపడా నైపుణ్యం లేక సతమతమవుతున్నారని అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అసాధ్యం కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మండల స్థాయిలో నిరుద్యోగులకు ఉచితంగా వృత్తి విద్య శిక్షణ ఇచ్చి శిక్షణ పూర్తయిన తర్వాత వారికి ఉద్యోగాలు కల్పిస్తూ అవసరమైన వారికి బ్యాంకు రుణాలు ఇచ్చినట్లయితే యువకులు ఎంచుకున్న రంగాలలో వృద్ధి చెందుతారని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత విజ్ఞానాన్ని పెంపొందించుకుంటు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య చిల్ల అంజయ్య రామగళ్ళ సంజీవ సగ్గు నరసింహ నాగరాజు సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ డివిజన్ లో బారాస కార్యకర్తల సమావేశం





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఆగస్టు 11:** శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ బస్తీలో బారాస కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ఉద్యమకారులు మైనారిటీ నాయకులు కార్యకర్తలు. హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య ఉద్దేశం శేరిలింగంపల్లి లోని కార్యకర్తలకు భరోసా ఇచ్చి పార్టీని బలోపేతం చేయడానికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని పార్టీ జెండాను విడువబోమని అన్నారు. ఈ పదేండ్ల పాలనలో అభివృద్ధికి పెద్దపీట వేసిన కేసీఆర్ ను ఎన్నడూ మరువబోమని కార్యకర్తలను కంటి రెప్పల కాపాడుకుంటున్న కేటీఆర్ కు పార్టీకి అండగా మేము ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య నగర్ సుభాష్ చంద్రబోస్ నగర్ కృష్ణా నగర్ కాలనీ ఉద్యమకారులు సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల కట్టలేని బంధమే స్నేహబంధం.!



ఉదారత చాటుకున్న క్లాస్ మేట్స్

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 11:** స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలిచిన మిత్ర బృందం1991–1992 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన అడ్డ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నప్పుడు ఆనాటి పూర్వ స్నేహితులు.ఇటీవల చౌళ్లరామారం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో స్నేహితుని కుటుంబానికి బాసటగా నిలవాలని తోటి మిత్రులు తమకు తోచిన సహాయాన్ని ఆదివారం 20,500 ఇరువై వేల ఐదు వందల రూపాయలను తమ స్నేహితుడు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏదో తమకు తోసిన విధంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. తమ స్నేహితుడు ఈ లోకాలను వదిలి వెళ్ళడంతో ఆనాటి మిత్ర బృందం కన్నీటి పర్యంతమై..స్నేహితుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. స్నేహానికి కులం మతం ప్రాంతం రంగు రుచి అనే బేధాభిప్రాయాలు ఉండని బంధమే స్నేహబంధం అని గుర్తు చేస్తూ..రక్త బంధం కంటే స్నేహ బంధమే గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుస్స రామస్వామి తీగల నర్సిరెడ్డి ఎస్.కె జహంగీర్ నారబోయిన క్రిష్ణయ్య వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు కుమారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లోజి నర్సయ్య మృతికి సంతాపం తెలిపిన ఖమ్మం జిల్లా మాల మహానాడు నేతలు




**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 11:** ఖమ్మం పట్టణంలో ఉల్లోజి నర్సయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత రాత్రి తుది శ్వాస విడిచారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉల్లోజి నరసయ్య ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపీడీవో బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగంలో ఒక చురుకైన ఉద్యోగిగా అనేక మంది మన్ననలు పొంది ఉద్యోగరీత్యా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు వారు లేని లోటు తీరనిది వారికి మాల మహానాడు తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ఓదార్పు నిచ్చి కుటుంబానికి మనోధైర్యం నింపారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ నగర స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ దాసరి శ్రీనివాస్ కొరివి భాస్కర్ కరాటే వేణు తదితరులు పాల్గొని నరసయ్య మృతికి సంతాపం తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు

## నూర్ బాషా (ముస్లీం) సంఘం అధ్యక్షుడిగా రబ్ సన్మానించిన ఖుతుబోద్దీన్ పాషా

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి ఆగస్టు 11:** నూర్ బాషా సంఘం (ముస్లీం) అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన అబ్దుల్ రబ్ విజయం సాధించాడు పట్టణంలోని సంఘం భవనంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఎండీ రజాక్,అబ్దుల్ రబ్ లు పోటీ చేయగా 41 ఓట్లు పోలవగా అబ్దుల్ రబ్ కు 22, రజాక్ కు 19 ఓట్లు రాగా రబ్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూర్ బాషా (ముస్లీం) సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రబ్ విజయం సాధించగా మార్కాజీ ఇంతే జామి కమిటీ మిల్లతే ఏ ఇస్లామీయ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆద్వర్యంలో రబ్ ను పూలమాల శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నయుమ్ మహమ్మద్ సమియుద్దిన్ నిజాం అబ్దుల్ అజీజ్ కోరే రాజు అభి నవీన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని బండ్రుకు వినతి పత్రం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం కో-కన్వీనర్లు మొరిగాడి శేఖర్ కామిటికారి అశోక్ ఎండీ సలీం పేరపు రాములు సభ్యులు చింతకింది మురళి జూకంటి పౌల్ బొమ్మకంటి బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జనగాం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆలేరులో హర్ ఘర్ తిరంగా అభియాన్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 11:** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరచి పూలమాలవేసి స్మరించుకున్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల శ్రీనివాస్ బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు పులిపలుపుల మహేష్ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్ కళ్లెం రాజు గౌడ్ కార్యదర్శి వెంకటేష్ బూత్ అధ్యక్షుడు మద్దెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న సమస్యలను టిపిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి దృష్టికి తీసుకెళ్లిన చింతకింది వెంకటేశ్వర్లు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 10:** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా ఇంచార్జి చింతకింది వెంకటేశ్వర్లు చేనేత కార్మికుల సమస్యలను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్థపు మురళి దృష్టికి తీసుకెళ్లారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శుభం గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన మహాసభలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతకింది వెంకటేశ్వర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నేతన్నల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా విన్నవించుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించి తప్పకుండా చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని హామీ ఇచ్చారని వెంకటేశ్వర్లు తెలిపారు.

## కాంగ్రెస్ నేత లంజపల్లి కనకయ్య ఆశయాలను కొనసాగిస్తాం




**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 11:** తాను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం అంకితమై పనిచేసిన కీర్తిశేషులు మాజీ జడ్పిటిసి లంజపల్లి కనకయ్య ఆశయాలను కొనసాగిస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు మండల పరిధిలోని జూపెడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీ జడ్పిటిసి లంజపల్లి కనకయ్య రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన కుమారులు లంజపల్లి శ్రీనివాస్ శ్రీకాంత్ మాట్లాడుతూ మా నాన్నగారు చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని మా అమ్మ కీర్తి శేషులు లంజపల్లి అంజమ్మ మాజీ ఎంపీటీసీ గా పని చేశారని నాన్న కనకయ్య తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆయన బాటలో మేము కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లంజపల్లి రజిత శ్రీనివాస్ లంజపల్లి శ్రీకాంత్ లంజపల్లి నాగార్జున వనవాసం నరేందర్ రెడ్డి మట్టే వీరబాబు జంపాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

